ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ఎస్పీని కలిసిన ఎస్సై


ఎస్పీకి మొక్కను అందజేస్తున్న ఎస్సై గంగన్న

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): లింగాపూర్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ గంగన్న శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఎస్సై గంగన్న గతంలో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ఎస్సైగా పనిచేశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వరన్యాయం జరిగేలా బాధ్యతలు నిర్వహించాలని ఎస్పీ అన్నారు.

బాధ్యతలు స్వీకరించిన లింగాపూర్ ఎస్సై

లింగాపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): లింగాపూర్ ఎస్సైగా సిహెచ్ గంగన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై ప్రవీణ్‌కుమార్ బదిలీపై బెజ్జూరుకు వెళ్లగా ఆసిఫాబాద్ నుంచి ఎస్సై గంగన్న ఇక్కడికి వచ్చారు.

ఊసే లేని 'మాస్టర్ ప్లాన్'

- సర్వే పూర్తిచేసి మూడేళ్లు
- అమలు చేస్తే అభివృద్ధి కానున్న మున్సిపాలిటీ


రద్దీగా ఉన్న కాగజ్‌నగర్ మార్కెట్ రోడ్డు(ఫైల్)

కాగజ్‌నగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో చేపట్టిన మాస్టర్‌ప్లాన్ సర్వే పూర్తి చేసి ఇప్పటికీ మూడేళ్లు గడుస్తోంది. అయినా ఇంతవరకు అమలుకు అడుగు ముందుకు పడలేదు. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని పట్టణవాసులు పేర్కొన్నారు. ఢిల్లీకి చెందిన డీడీఎఫ్ కన్సల్టెంట్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే నిపుణుల బృందంతో మాస్టర్‌ప్లాన్ అమ లుకు సర్వేలు చేయించారు. ఈ సర్వేను ఆన్‌లైన్‌కు కూడా అనుసంధానం చేశారు. మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తే 30వార్డులు అంతర్గత రోడ్లు అభివృద్ధి కానున్నాయి. ఈ సర్వే పూర్తి కాగానే అప్పట్లో ఎన్నికల కోడ్ రావటంతో పనుల అమలుకు బ్రేక్‌పడింది. కాగజ్‌నగర్ పట్టణంలో ఎంజీ రోడ్డు నుంచి నేరుగా రైల్వేకాలనీకి వెళ్లేవరకు ఇరుకు రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లపై కనీసం నడవ లేని పరిస్థితులున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండడం, గుంతలు పడి ఉండడంతో తరుచూ ప్రమా దాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న జనాభాకు 2040లో ఉండే జనాభా ఎంతమేర పెరుగుతుందన్న అంచనాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించారు. అది అమలైతే కాగజ్‌నగర్‌లోని దాదానగర్, మార్కెట్ కమిటీ చెక్ పోస్టు కాలనీ తదితర రోడ్లు అభివృద్ధి అయ్యే అవకాశాలున్నాయి. కాగా పదిహేను రోజుల క్రితం కూడా మున్సిపాల్టీ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ల వెడల్పు, అంతర్గత రోడ్లు, మురికికాల్వల నిర్మాణం కోసం అవసరమయ్యే నిధులపై చర్చించారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీ అధికారులు ఆయా పనులకు రూ.25కోట్ల మేర నిధులు అవసరమవుతాయని నివేదికలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపించారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే పట్టణ అభివృద్ధి జరిగే అవకాశాలున్నాయి.

మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి

-సుభాష్, కాగజ్‌నగర్



పట్టణంలో ప్రధానకూడళ్ల, ఆర్వోబీ వద్ద అంతర్గతరోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా ఉంది. వాహనాలు సరిగా వెళ్లలేని పరిస్థితి ఉంది. ఆదివారం వచ్చిందంటే ట్రాఫిక్‌జాం అవుతోంది. మార్కెట్‌లో కూడా వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ సమస్యలన్నీ తీరాలంటే మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి.

అభివృద్ధి జరుగుతుంది..

-రెడ్డి గోపి, కాగజ్‌నగర్



మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే పట్టణంలోని ప్రధాన సమస్యలు తీరుతాయి. ప్రధానకూడళ్ల వెడల్పు అవుతాయి. మార్కెట్‌లో రద్దీ అధికంగా ఉంటుంది. పండుగ పూట అయితే చాలా కష్టాలు పడాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే బాగుటుంది.

కన్నుల పండువగా గాయత్రీ మహాయజ్ఞం


గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కాగజ్‌నగర్/కాగజ్‌నగర్‌టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లోని గాయత్రీ శక్తిపీఠంఆధ్వర్యంలో గాయత్రీ ఆలయంలో శుక్రవారం 24 కుండీల గాయత్రీ మహాయజ్ఞం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం గాయత్రీపూజ నిర్వహించారు. అనంతరం గాయత్రీ తీర్థ్ శాంతికుంజ్ హరిద్వార్‌కు చెందిన ముఖ్య ప్రతినిధులు సందీప్‌కుమార్, శివాజీరావు, శివరాం పటీదర్, గణపత్ వైష్ణవ్ యజ్ఞం జరిపించారు. ఈ సందర్భంగా గాయత్రీపరివార్ సభ్యులు మాట్లాడుతూ విశ్వశాంతి మనుగడ కోసంఏటా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మహాయజ్ఞం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక గాయత్రీపరివార్ కమిటీసభ్యులు లక్ష్మారెడ్డి, సీహెచ్ రవి, సునీల్‌శుక్లా, శ్రీకాంత్ శుక్లా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక


జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ గిరిజన ఆదర్శ క్రీడాపాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అమూల్య, ముత్తుబాయి, అనిత, మౌనిక ఈనెల25 నుంచి 29వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల్లో, ఈనెల 25నుంచి 30వరకు ఉత్తర్‌ప్రదేశ్ లోని లక్నోలో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను క్రీడాధికారి మీనారెడ్డి, టీడబ్ల్యూ డీడీ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో చిరంజీవి, కోచ్‌లు తిరుమల్, హెచ్‌డబ్ల్యూవో సాయిబాబా అభినందించారు.

యువత భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలి: కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యువత తమ భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పోటీ పరీక్షలు సన్నద్ధమవుతున్న యువతకు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తమకెరీర్‌ను సరైనమార్గంలో ఎంచుకుని మంచి భవిష్యత్‌ను తయారు చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యువత నైపుణ్యతవైపు దృష్టిసారించాలని మానసికంగా ధ్రుడంగా ఉండాలని, చెడు మార్గాల వైపు వెళ్లకూడదని తెలిపారు. ధ్యానం, యోగ, నిస్వార్థసేవ, నాయకత్వలక్షణాలు కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలు అయితే జీవితాన్ని నష్టపోతారని తెలిపారు. ఉన్నత ఉద్యోగాలు సాధించి ఈప్రాంత అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి..

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల23న తేదీన జిల్లాలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంచేపట్టి సంవత్సరం కావస్తున్నందున ప్రభుత్వం ఈనెల 19నుంచి డిసెంబరు 7వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈనెల23న సాయంత్రం4గంటలకు జిల్లాకేంద్రంలోని జన్కాపూర్ తాటియాగార్డెన్స్‌లో నిర్వహించే విజయోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


బాధితులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిలాటిగూడ గ్రామానికి చెందిన పిప్పిరే ప్రభాకర్‌కు వైద్యానికి అవసరమైన లక్షల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ తదితరులు ఉన్నారు.

పథకం నుంచి రాయితీ మినహాయింపు

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న టి-ప్రైడ్ పథకంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి ట్యాక్సీ ప్లేట్‌కార్లు, టాక్సీలకు అందించే రాయితీని పథకం నుంచి మినహాయించామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మదిరే అశోక్ తెలిపారు. రవాణారంగంలో భాగంగా జేసీబీలు, డెలివరీ వ్యాన్లు, జడ్ కింగ్ మెషిన్లు, ట్యాక్సీప్లేట్ కార్లు, టాక్సీలు రాయితీ ద్వారా పొందారని అన్నారు. డిసెంబరు 1నుంచి టాక్సీప్లేట్ కార్లు, టాక్సీలకు సబ్సిడీ పొందేందుకు టి-ప్రైడ్ పథకం నుంచి మినహాయించామని, మిగితా వాహనాలన్నింటికి పథకంలో ఎలాంటి మార్పులు చేయలేదని తెలిపారు. మార్పును గమనించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నేడు సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి బాబా 99వజయంతి వేడుకలను పట్టణంలోని సత్యసాయిబాబా ఆలయంలో శనివారం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. జయంతిని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం 5.30గంటల నుంచి ప్రత్యేకపూజలను నిర్వహిస్తామన్నారు. అనంతరం అన్నదానం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు

రేపు జిల్లా టీడబ్ల్యూటీయూ ఎన్నికలు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం(టీడబ్ల్యూటీయూ) జిల్లా ఎన్నికలను ఈ నెల24న జిల్లాకేంద్రంలోని ఆదివాసీ భవనంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, ఉద్ధవ్ తెలిపారు. ఈ ఎన్నికలకు సంఘబాధ్యులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్


బాధితులను పరామర్శిస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

బెజ్జూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రాణహిత నదిలో ముగ్గురు యువకులు మృత్యువాతపడగా వారి కుటుంబాలను ఆదుకుంటామని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మృతుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం లంబాడీగూడ గ్రామంలో స్వేరోసర్కిల్ ఏర్పాటు చేసిన ఉచిత స్టడీ సర్కిల్‌ను ప్రారంభించారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోకూడా ఉచితస్టడీసర్కిల్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మార్తిడి, పోతెపల్లి, బారెగూడ గ్రామాల్లో కార్యకర్తలతో మాట్లాడారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఆయనవెంట నాయకులు శ్యాంరావు, రాంప్రసాద్, రాజ్ కుమార్, రాజు, సలీం, ఖాజా మోయినుద్దీన్, మోహన్, ప్రకాష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల జిల్లా కమిటీ ఎన్నిక


ఉమర్‌హుస్సేన్

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉమర్ హుస్సేన్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం విజయ్, ఉపాధ్యక్షులుగా జాదవ్ జితేందర్, కోటప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్‌గా భానుమతి, కార్య దర్శిగా పోచయ్యతోపాటు 15మందితో జిల్లాకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

కౌటాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 23 నుంచి 25వరకు మహబూబ్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు మండల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ, శ్రీకాంత్, రాజేష్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు నారాయణసింగ్ తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్‌లోపాటు ఉపాధ్యాయులు హరికృష్ణ, తదితరులు అభినందించారు.

ప్రాన్ నెంబరు అలాట్ చేయాలి

కాగజ్‌నగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ ద్వారా రెండు నెలల క్రితం నియామకం అయిన ఉపాధ్యాయుల ఎంప్లాయి ఐడీలు పూర్తైన ఉపాధ్యాయులకు వెంటనే ప్రాన్ నెంబర్‌ను అలాట్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నాయ కులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కాగజ్‌నగర్ ఎస్టీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రాన్, ఇతరబిల్లులకు సంబంధించి ఎస్టీవో కార్యాలయంలో డబ్బులు ఆశిస్తున్నట్లుగా తెలిసిందని ఇది సరైంది కాదని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శాంతికుమారి, మహిపాల్, బాజీఖాన్, శివానంద్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకుల నిరసన


నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఎదుట అయిదురోజులుగా రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు దివ్యాంగులకు రూ.6వేలపింఛన్, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పెన్షన్‌ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈదీక్షలకు మాజీఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌యాదవ్ మద్దతుతెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, ఇస్లావత్ హసన్, శ్రీనివాస్, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపులి సంచారంపై వదంతులు

జైనూర్, నవంబరు 22,ఆంధ్రజ్యోతి): మండలంలోని శివనూర్ పరిసర అటవీ ప్రాంతంలో శుక్రవారం జింకపై ఊర కుక్కలు దాడిచేసి చంపేశాయి. గ్రామస్థులు మృతి చెందిన జింకను చూసి పులి చంపిందని ప్రచారం చేశారు. దీంతో పులి వచ్చిందని గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. గ్రామ పరిసరాల్లోని అడవిలోకి పులి వచ్చిందని, ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని రైతులు, కూలీలు మధ్యాహ్నమే ఇంటికి పరుగులు తీశారు. సమాచారాన్ని తెలుసుకున్న అటవీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జింకను చంపింది పెద్దపులి కాదని, కుక్కలని అధికారులు నిర్ధారించారు. దీంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సహజసిద్ధంగా ఉన్న బాలల్లో ఉన్న శక్తిసామర్థ్యాన్ని వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల27,28తేదీల్లో ఆసిఫాబాద్ సెయింట్ మేరీ ఉన్నతపాఠశాలలో సైన్స్ ఇన్‌స్పైర్ ఎగ్జామినేషన్, బాల విజ్ఞాన ప్రదర్శనని ఏర్పాటు చేయనున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లింగాపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నేడు లింగాపూర్, సిర్పూర్(యు), జైనూర్ మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని జేఎల్ఎం టేలంగరావు అన్నారు. 33కేవీ లైన్‌లలో మరమ్మతులు జరుగుతున్నందున మూడు మండలాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిసారించాలి: కలెక్టర్


కాగజ్‌నగర్: ఎంజీపీఎస్ పాఠశాలను సందర్శిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా


దహెగాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, నవంబరు 22(అంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్‌పంపు ఏరియాలో గల మహాత్మజ్యోతిబాపూలే, తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదులు, మూత్రశాలలు, తరగతిగదులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధవహించాలని, నాణ్యమైన బోధన అందించా లన్నారు. పదవతరగతి వార్షికపరీక్షలు సమీపిస్తున్నందన విద్యార్థులను సన్నద్ధం చేయాలని, అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీసీసంక్షేమశాఖ ఇన్‌చార్జి అధికారి సజీ వన్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరిలో కలెక్టర్ హాస్టల్ నిద్ర..

కెరమెరి: మండలంలోని హట్టి గిరిజన సంక్షేమ హాస్టల్‌లో శుక్రవారం రాత్రి కలెక్టర్ వెంకటేష్ దోత్రే విద్యార్థులతో కలిసి బసచేశారు. అంతకుముందు ఆయన హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధమవు తున్నారు, అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉన్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట ఎంపీడీవో అంజద్‌పాషా, డీట్యూటీ తహసీల్దార్ సంతోష్‌కుమార్, ఎంఈవో ప్రకాష్‌తో పాటు పలువురు ఐటీడీఏ అధికారులున్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి..

దహెగాం: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం దహెగాం మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. నిబంధనల ప్రకారం తేమశాతం, తాలు, మట్టిబెడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం తాగు నీరు, టార్పాలిన్‌లు, గన్నీసంచులు అందుబాటులో ఉంచాలన్నారు. సన్నరకం ధాన్యంకు రూ.500బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అలాగే సన్నరకం గుర్తించే విషయంలో పరిశీలించే పద్ధతిని పరిశీలించారు. ధాన్యం రైస్ మిల్లులకు చేరుకోగానే మిల్లర్లు కోత పెడుతున్నారని పలువురు రైతులు కలెక్టర్‌దృష్టికి తీసుకువచ్చారు. అధికారులను అందుబాటులో ఉంచి మిల్లర్లు కోత విధించకుండా చర్యలు చేపడుతామన్నారు. రాత్రి వేళల్లో మంచి కురుస్తుందని ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలీన్‌లు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌ను కలెక్టర్ సందర్శించారు. అలాగే తహసీల్దార్‌కార్యాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్‌వెంట సివిల్‌సప్లయి డీఎం నర్సింహరావు, డీఆర్డీవో దత్తారాం, ఏఎస్‌వో సాధిక్, ఏడీఏ మనోహర్, తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేందర్, డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, శ్యాముల్, లక్ష్మణ్, నారాయణ, జీవన్, ఏఈవోలు ఆనంద్, దీపక్, వంశీ ఉన్నారు.

వంటలు రుచికరంగా వండాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన వంటలను వండాలని డీడీ రమాదేవి అన్నారు. శుక్రవారం ఆదర్శ క్రీడాపాఠశాలలో జిల్లాలోని కుక్, కామాటీలకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగదులను, స్టోర్‌రూంలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని అన్నారు. కూరగాయలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్ర మంలో డాక్టర్ వినకుమార్, ఏటీడీవోలు చిరంజీవి, శ్రీనివాస్, కమర్‌హుస్సేన్, జీసీడీవోలు శకుంతల, జిల్లా స్పోర్ట్స్ అధికారి మీనారెడ్డి, హెచ్ఎం జంగు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీడీ రమాదేవి

క్రైం కార్నర్

పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

జైనూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాట్నాపూర్ గ్రామానికి చెందిన డుక్రె రాందాస్(44) అనే రైతు శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డుక్రె రాందాస్ గ్రామంలో తనకున్న ఐదెకరాల్లో పత్తిని సాగు చేశాడు. రూ.60వేల వరకు పెట్టుబడి పెట్టాడు. ఆశించిన దానికంటే తక్కువగా 10క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. దీంతో దిగుబడి సరిగా రాలేదన్న బెంగలో ఉండిపోయాడు. మనస్తాపం చెంది శుక్రవారం చేనులో పత్తికి పిచికారీ చేసే పురుగుల మందు తాగగా గమనించిన అతడి కుమారులు వెంటనే ఉట్నూరు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాందాస్ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైసాగర్ తెలిపారు.

మోసం చేసిన వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష

వాంకిడి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యువతిని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 10సంవత్సరాల జైలుశిక్ష, రూ.25,000 జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్‌ప్రధాన న్యాయాధికారి ఎంవీరమేష్ తీర్పుఇచ్చినట్లు వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపారు. వాంకిడి మండలం తేజాపూర్ గ్రామానికి చెందిన నగోస్ వినేష్ అదే గ్రామానికి చెందిన మహిళను ప్రేమిస్తున్నానని, పెళ్లిచేసుకుంటానని చెప్పి శారీరకంగా లొం గదీసుకున్నాడు. మహిళ కుటుంబసభ్యులు పెళ్లి చేసుకోవాలని అడుగగా అతను నిరాకరించాడు. దీంతో సదరుమహిళ వాంకిడి పోలీసుస్టేషన్‌లో 20.11.2021న ఫిర్యాదు చేయగా అప్పటి ఐవో సుధాకర్ నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. పీపీ జగన్మోహన్‌రావు సాక్షులను హాజరుపర్చగా నేరం రుజువుకావడంతో నిందితుడు నాగేశే వినేష్‌కు 10సంవత్సరాల జైలుశిక్ష, రూ.25,000 జరిమానా విధిస్తూ జిల్లాజడ్జీ తీర్పు ఇచ్చారు. నిందితులకు శిక్షపడేలా కృషిచేసిన డీఎస్పీ కరుణాకర్, సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, కోర్టు ఆసి ఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, కోర్టు సిబ్బంది ఫూల్ సింగ్‌ను ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

భీమారం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మద్దికల్-ఆరేపల్లి మధ్య గల రిజర్వు ఫారెస్టు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం రాత్రి పట్టుకు న్నట్లు మంచిర్యాల అటవీ రేంజ్ అధికారి రత్నాకర్‌రావు తెలిపారు. అడవిలో వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బంది వెళ్లి పట్టుకున్నారన్నారు. ట్రాక్టర్‌ను అటవీ శాఖ కార్యాలయానికి తరలించి ట్రాక్టర్ యజమాని సంజీవరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

భీమిని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవాలయాలు, చర్చీలు, మసీదుల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తాండూరు సీఐ కుమారస్వామి అన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రార్థన స్థలాలపై ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోయాయన్నారు. తాగినమైకంలో రాళ్లు రువ్వడం, విగ్రహాలు ధ్వంసం లాంటి దుశ్చర్యలతో కొందరు దుండగులు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవ ర్తిస్తున్నారన్నారు. సీసీ కెమెరాలు ఉంటే దుండగులను గుర్తించడం సులువు అవుతుందన్నారు. సీఐతో పాటు ఎస్సై విజయ్‌కుమార్ ఉన్నారు.

పేలిన ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ

మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం


ప్రమాదంలో దగ్ధమైన బైక్‌లు

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని చిం తపండువాడకు చెందిన అప్పని నాగరాజు ఇంట్లో ఎలక్ట్రిక్‌బైక్ బ్యాటరీ పేలింది. ఈ సంఘటనలో ఎలక్ట్రిక్ బైక్‌తోపాటు పక్కనే ఉన్న మరో రెండు ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున ఇంటి లోపల పార్క్ చేసిన ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ నుంచి పొగలు వచ్చి మంటలు చెలరేగాయన్నారు. బ్యాటరీ పేలిన శబ్దం రావడంతో లేచి చూసేసరికి ఇంటి చుట్టూ పొగ కమ్ముకుందని, బైక్‌ల వద్దకు వెళ్లి చూడగా కాలిపోతున్నాయని తెలిపాడు. ఎలక్ట్రిక్ బైక్ పక్కనే ఉన్న సుజుకీ ఆక్టీవా, హోండా ఎస్‌పీ-125 బైక్‌లకు మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమయ్యాయని పేర్కొన్నాడు. ఇంట్లో కిరాయికి ఉన్న వారికి చెందిన మరో రెండుబైక్‌లను పక్కకులాగగా ఒకబైక్ పాక్షికంగా దగ్ధమైందన్నారు. వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అం దించగా వారు వచ్చి మంటలను ఆర్పివేశారని తెలిపాడు. ప్రమాదంలో సుమారు రూ.3లక్షల వరకు నష్టం జరిగిందని నాగరాజు తెలిపాడు. వాహనాల మెయింటె నెన్స్ సరిగా లేకనే బ్యాటరీలు పేలుతున్నాయని ఫైర్ సిబ్బంది పేర్కొన్నారు.

ఒకరి బైండోవర్

జన్నారం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) :కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం రేంజ్‌లో అక్రమంగా కలప రవాణా చేస్తున్నారనే అభియోగంపై బాదంపల్లి గ్రామానికి చెందిన జాడిరాజం అనేవ్యక్తిని శుక్రవారం తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు రేంజ్‌అధికారి సుష్మారావు తెలిపారు. అక్రమంగా చెట్లను నరికినా, కలప రవాణా చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పిన ఆటో

మల్యాల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజన్న దర్శనం చేసుకొని తిరిగివెళుతున్న భక్తుల ఆటో ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రికి చెందిన ఓ కుటుంబం కొండ గట్టుకు వచ్చి వెళుతుండగా గతంలో ఆర్టీసీ బస్సు ప్రమాదం జరిగిన చోట ఆటో అదుపు తప్పి పక్కన గల విద్యుత్ స్తంభానికి ఢీకొని రక్షణగోడ వద్ద నిలిచింది. ఆటోలో వారందరూ క్షేమంగా బయటపడ్డారు. పోలీసులు ఆటోను ఎక్స్‌కావేటర్ సాయంతో బయటకు తీశారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అనాథాశ్రమానికి తరలింపు


యువకున్ని ఆశ్రమానికి తీసుకువెళ్తున్న కుమార్

గర్మిళ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ వ్యక్తిని కల్వరి యువశక్తి అనాథాశ్రమం వ్యవస్థాపకుడు ములుకాల కుమార్ అలియాస్ కల్వరి కుమార్ శుక్రవారం అక్కున చేర్చుకున్నారు. మతిస్థిమితం లేని యువకుడు రైల్వేస్టేషన్ రోడ్డులో తిరుగుతుండగా స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. పట్టణ ఎస్ఐ సనత్‌రెడ్డి కల్వరి కుమార్‌కు సమాచారం అందించారు. ఆయన యువకుడిని ఆశ్రమానికి తీసుకువెళ్లారు. కుమార్ మాట్లాడుతూ మతిస్థిమితం లేని వారు ఎవరైనా కనిపిస్తే 9701973636, 931018678కు సమాచారం అందిం చాలన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని ఓవర్‌బ్రిడ్జి సమీపంలో హెయిర్‌సెలూన్‌లో మంగళవారం షార్ట్‌సర్క్యూట్ సంభవించి నష్టం వాటిల్లగా బాధిత షాపు నిర్వాహకుడు శ్రీకాంత్‌కు శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ సల్లమహేష్ రూ.30వేలను ఆర్థిక సహాయాన్ని అందించారు. దబ్బెట శ్రీకాంత్, శ్రావణ్, మల్లేష్, సురేష్, సంపత్ పాల్గొన్నారు.

కోల్‌కత్తా సమావేశంలో పెద్దపల్లి ఎంపీ

మందమర్రి టౌన్, నవంబర్ 22 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ వివేక్ శుక్రవారం కోల్‌కతాలోని సీఎస్ఆర్ఐ సీజీసీఐఆర్(సిరామిక్స్ సెంట్రల్ గ్లాస్ అండ్ సిరామిక్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో గాజు, సిరామిక్స్‌పై జరిగిన సైన్స్ అండ్ టెక్నాలజీ పురోగతులపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిశోధన, అభివృద్ధి, నూతన ఆవిష్కరణలపై చర్చలు జరిగాయని తెలిపారు. ఎంపీని నిర్వాహకులు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు.



మరమ్మతులకు నోచుకోని భవనాలు

అరకొర వసతుల మధ్య చదువులు

వినియోగంలోకి తెస్తే మేలు

నిరుపయోగంగా తరగతి గదులు..

బెజ్జూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అదో చదువుల దేవాలయం. నిత్యం విద్యార్థులతో కళకళలాడాల్సి ఉండగా సమస్యలతో సహవాసం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల. ఇక్కడి పాఠశాలలో గతంలో నిర్మించిన భవనాలు పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.నిరుపయోగంగా ఉన్న భవనాలకు మరమ్మతులు చేయని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో 1నుంచి 7తరగతులు కొనసాగుతుండగా సుమారు 200మంది విద్యార్థులున్నారు.

మరమ్మతులపై ఏది దృష్టి?

మండల కేంద్రంలో గతంలో నిర్మించిన భవనాలు ప్రస్తుతం నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. వాటికి చిన్నపాటి మరమ్మతులు చేపడితే ఉపయోగంలోకి వచ్చే అవకాశం ఉంది. భవనాలు వినియోగించని కారణంగా విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోంది. దీంతో పాఠశాలలో చదివే అన్ని తరగతుల విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో ఉర్దూమీడియం విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. మరో భవనంలో కొంతమంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రస్తుత భవనాలు నిరుపయోగంగా మారడంతో పశువుల కొట్టంలా మారుతున్నాయి.

తప్పని అవస్థలు..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నారు. ఉచిత పుస్తకాలు, భోజనంతోపాటు ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న భవనాలను వినియోగంలోకి తెస్తే విద్యార్థులకు కొంత సౌకర్యంగా ఉండే అవకాశం ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న భవనాలు

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

ఈసుగాం ఎస్సైగా మహేందర్


బాధ్యతలు స్వీకరిస్తున్న మహేందర్

కాగజ్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం ఈసుగాం ఎస్సైగా మహేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన రామన్‌కుమార్ ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించా లన్నారు.

బెజ్జూరు ఎస్సైగా ప్రవీణ్‌కుమార్


బాధ్యతలు చేపడుతున్న ప్రవీణ్‌కుమార్

బెజ్జూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ అన్నారు. లింగాపూర్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై రాగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్సైవిక్రం ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు.

సర్వే ఆన్‌లైన్ నమోదును పరిశీలించిన ఆర్డీవో



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబసర్వేలో భాగంగా చేపడుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శుక్రవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావు పరిశీలించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీని పరిశీలించి పలుసూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు సంఘీభావం


నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న స్థానిక నాయకులు

కౌటాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పును ఆధారంగా చేసుకుని ఎస్సీ వర్గీకరణకై ఆర్టికల్ 341ను సవరిస్తూ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని శుక్రవారం హైదరాబాద్‌లో మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు స్థానిక నాయకులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం స్థానిక నాయకులు భాస్కర్, శ్రీమాన్, రోహిత్, నరేష్, సుధాకర్‌లు మద్దతు తెలిపారు.

జిల్లాస్థాయి స్పోర్ట్స్ కరాటే నూతన కమిటీ

గర్మిళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి స్పోర్ట్స్ కరాటే కమిటీని శుక్రవారం మంచిర్యాలలో శుభం ఫంక్షన్‌హాలులో ఎన్నుకున్నట్లు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారిరమేష్ తెలిపారు. అధ్యక్షులుగా విజ్జగిరి రవి, ప్రధాన కార్యదర్శిగా మాటూరి శివమహేష్, కోశాధికారిగా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా శంకర్, రాజనర్సు, జితేందర్, సంయుక్తకార్యదర్శులుగా శ్రీనివాస్, సందీప్, బారతి, శ్రీలేఖ, ఈసీ మెంబర్లుగా వెంకటస్వామి,మౌని గణపతి, నరేష్, మల్లయ్య, సాగర్, మధునయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేష్, రఘునాథ్‌రెడ్డి, రాజ్‌వీరు తదితరులు పాల్గొన్నారు.

'మాఊరు' సేవా సంఘం సేవలు ఆదర్శం

మందమర్రి టౌన్, నవంబర్ 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఊరు మందమర్రికి చెందిన మాఊరు సేవా స్వచ్ఛంద సంస్థ ప్రజల కోసం అందిస్తున్న సేవలుఅందరికి ఆదర్శప్రాయమని అఖిలభారత యాదవ సంఘం మంచిర్యాలజిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్‌నాయకులు బండి సదానందం యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పలువురు పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సరుకులను అందజేశారు.

సిర్పూర్(యు)లో 9.9డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు


సిర్పూర్(యు)లో చలిమంట కాగుతున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలు

ఆసిఫాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలు చలితీవ్రతకు గజగజ వణుకుతున్నాయి. శుక్రవారం రాష్ట్రంలోనే సిర్పూర్(యు) మండలంలో 9.9డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే తిర్యాణిలో 11.0డిగ్రీలు, వాంకిడిలో 12.0డిగ్రీలు, కెరమెరిలో 12.1డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వారంరోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో ఏజెన్సీ మండలాల్లోని ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలినుంచి ఉపశమనం పొందేందుకు నెగళ్లు, చలిమంటలు కాగుతున్నారు.

మంచిర్యాల: జిల్లాలోని నెన్నెల మండలంలో శుక్రవారం 13 డిగ్రీల కనిష్టఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జన్నారం మండలం తపాల్‌పూర్‌లో 13డిగ్రీలు, వేమనపల్లి మండలం నీల్వాయిలో 13.4డిగ్రీలు, జన్నారం మండల కేంద్రంలో 13.5డిగ్రీలు, భీమారం మండలంలో 13.5డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నష్టపరిహారం అందజేత


బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఎఫ్ఆర్వో

పెంచికలపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం ఎఫ్ఆర్వో విజయ్‌కుమార్ రేంజ్‌పరిధిలో ఈనెల మొదటివారంలో పులిదాడిలో మరణించిన పశువులు యజమా నులు సిడాం కిషన్‌రావుకు రూ.20వేలు, విష్ణుకు రూ.14వేల నష్టపరిహారం చెక్కును శుక్రవారం అందజేశారు. కార్యక్ర మంలో ఎఫ్ఎస్‌లు అస్మ, జగన్మోహన్‌గౌడ్, ఎఫ్‌బీవోలు విజయలక్ష్మి, శ్రావణ్, సతీష్, లచ్చన్న, మహేష్ పాల్గొన్నారు.

చిన్న వాంకిడిలో వైద్యశిబిరం

వాంకిడి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నవాంకిడిలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యపరీక్షలు నిర్వహించి జ్వరాలతో బాధపడు తున్న పలువురి రక్తనమూనాలు సేకరించారు. అలాగే మురికి కాలువల్లో యాంటీలార్వా మందు పిచికారి చేయించారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, హెల్త్‌అసిస్టెంట్, భగవన్ దాస్, దిలీప్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

'యోగా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

బెజ్జూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యోగా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అచ్యుత్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయుష్ యోగా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో ఆరోగ్యవంతమైన జీవితంకోసం యోగాకేంద్రాలను ప్రారంభించిందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది అశోక్‌గౌడ్, అమర్ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన

సిర్పూర్(టి), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో శుక్రవారం షీటీం సభ్యులు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్క యువతీ ధైర్యంగా ఉండాలని, సహనం కోల్పోవద్దని, ఎంతటి వారినైనా ఎదురించాల న్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విధులకు సక్రమంగా హాజరుకావాలి

శ్రీరాంపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గైర్హాజరు కార్మికులు విధులకు సక్రమంగా హాజరు కావాలని ఎస్ఆర్పీ1,3 గ్రూప్‌ఏజెంట్ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. 100కన్నా తక్కువ మస్టర్లు ఉన్న పలువురు కార్మికులకు క్యాంటీన్‌హాలులో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఏజెంట్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగాన్ని కాపాడుకుంటూ ఉన్నతస్థాయికి చేరుకొని కుటుంబాన్ని ఆర్థికంగా పైస్థాయిలో ఉంచాలని సూచించారు. ఎస్ఆర్పీ1 గనిమేనేజర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగులు గైర్హాజరు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో గని సంక్షే మాధికారి ఎస్ సాధన్, పీవోపీ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్‌సహాయకార్యదర్శి మోత్కూరి కొమురయ్య, పిట్‌కార్యదర్శి దాడి రాజయ్య, ఉత్తమ ఉద్యోగి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

కార్మికుల హక్కులు సాధించేది ఏఐటీయూసీనే



మాట్లాడుతున్న సీతారామయ్య

మందమర్రి టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులు సాధించిపెట్టిన ఏకైక యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయానికి చెందిన ఐన్టీయూసీ నాయకులు సీవీ రమణ నేతృత్వంలో పలువురు కార్యాలయ సిబ్బంది ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరయూని యన్‌ల నుంచి చాలామంది తమ యూనియన్‌లో చేరుతు న్నారని పేర్కొన్నారు. యూనియన్‌లో చేరినవారికి వారి పనితీరును బట్టి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ నెల28న కొత్తగూడెంలో జరిగే స్ట్రక్చర్‌సమావేశాల్లో కార్మికుల సమస్యలను లేవనెత్తను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎండీరాజ్‌కుమార్, బ్రాంచి కార్యదర్శి సలేంద్రసత్యనారాయణ, దాగం మల్లేష్, ఏరియా ఉపాధ్యక్షుడు బీమనాథుని సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్లకు తీరని అన్యాయం

మందమర్రి టౌన్, నవంబర్ 22(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహరావు అన్నారు. శుక్రవారం విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో ఆయన సింగరేణిలో ఈపీ ఆపరేటర్లకు న్యాయం ఎప్పుడు జరుగుతుందో జవాబు లేని ప్రశ్నగా మిగిలిందన్నారు. ఈపీ ఆపరేటర్లు ప్రస్తుతం గ్రేడ్ అలవెన్సు కోసం అందరిని ప్రాధేయపడే పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇప్పటికైనా గుర్తింపు ప్రాతినిధ్యసంఘాలు మేల్కోవాలని, కార్మికసమస్యలపై యాజమాన్యాన్ని నిలదీస్తే బాగుంటుందన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు.

క్వార్టర్లలో సరైన సౌకర్యాలు కల్పించాలి

శ్రీరాంపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల కుటుంబాలు నివసించే క్వార్టర్లలో సరైన సౌకర్యాలు కల్పించాలని ఎస్‌వోటు జీఎం ఎన్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన నస్పూర్‌కాలనీలోని జీటీహాస్టల్, ఆర్కే5కాలనీ, కృష్ణకాలనీ, శ్రీరాంపూర్‌లోని ఉద్యోగుల క్వార్టర్లను తనిఖీ చేశారు. అన్నిచోట్ల నీటిసరఫరా, విద్యుత్ సరఫరా, పారిశుధ్య వసతులు సక్రమంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండాచూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీజీఎంలు అరవిందరావు, ఆనంద్ కుమార్, వీటీసీ మేనేజర్ కేవీ రామారావు, ఏరియా వర్క్‌షాప్ ఎస్ఈ రామిరెడ్డి, ఫోర్‌మెన్ మహేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సార్టింగ్ ఆఫీస్ తరలిపోతోంది..!

(5వ పేజీ తరువాయి..)

మంచిర్యాలలోని సార్టింగ్ ఆఫీస్‌ను కాజీపేటలోని ఎస్ఎస్‌హెచ్‌లో విలీనం చేయడం ద్వారా పార్సిళ్ల పంపిణీలో ఆలస్యం జరిగే అవకాశాలున్నాయి. ఉదాహరణకు మంచిర్యాలకు చెందిన ఓ వ్యక్తి కలెక్టర్‌కు ఏదైనా అంశంపై రిజిస్టర్ పోస్టు చేస్తే గతంలో నేరుగా అది మరునాడే కలెక్టరేట్‌కు చేరేది. ఇక్కడి సార్టింగ్ ఆఫీస్‌ను తరలిస్తే సదరు రిజిస్టర్ పోస్టు ముందుగా కాజీపేటలోని ఎస్ఎస్‌హెచ్‌కు వెళ్లి అక్కడి నుంచి తిరిగి మంచిర్యాలకు చేరుకొని, ఇక్కడి పోస్టాఫీసు ద్వారా కలెక్టరేట్‌కు చేరాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రిజిస్టర్ పోస్టు గమ్యం చేరేందుకు రెండు, మూడు రోజులు పట్టే అవకాశాలున్నాయి. ఆఫీస్‌ను తరలించడం వల్ల అత్యవసర సేవల్లోనూ జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే మాదిరిగా గతంలో స్పీడ్ పోస్టు కార్యాలయాలను సైతం 2018లో కాజీపేటలోని ఎస్ఎస్‌హెచ్‌కు తరలించడంతో ప్రస్తుతం అక్కడి నుంచే ఉత్తరాలు పంపిణీ అవుతున్నాయి. స్పీడ్ పోస్ట్ సేవలు అందు బాటులో ఉన్నప్పుడు 24 గంటలలోపు అందేవి. ప్రస్తుతం మూడు, నాలుగు రోజుల సమయంలో పడుతోంది. ప్రస్తుతం సార్టింగ్ కార్యాలన్నీ తరలిస్తుండంతో రిజిస్టర్ పోస్టు, ఆర్డినరి సేవల్లోనూ జాప్యం జరుగనుంది.

ఉద్యోగ సంఘాల స్పందన ఏదీ...?

మంచిర్యాలలోని సార్టింగ్ కార్యాలయం తరలిపోతే ప్రజలతోపాటు అందులో పనిచేసే ఉద్యోగులకూ తీరని నష్టం వాటిల్లుతుంది. ఇక్కడి సిబ్బంది మూకుమ్మడిగా కాజీపేటలోని ఎస్ఎస్‌హెచ్‌లో విధులు నిర్వహించాల్సి పరిస్థితులు ఉంటాయి. అయినా కార్యాలయం తరలిపో కుండా పోస్టల్ ఉద్యోగుల సంఘాలు ప్రయత్నించడం లేదు. ఒకవేళ సార్టింగ్ కార్యాలయం తరలింపును ఉద్యోగులు వ్యతిరేకిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారనే భయం వారిని వెంటాడుతోంది. కనీసం ఈ విషయం మాట్లాడానికి సైతం ఉద్యోగులు ముందుకు రాకపోవడం కొసమెరుపు. సంఘాల నేతలు హైదరాబాద్‌లోని ఉన్నతాధికారులను కలిసి సమస్యను విన్నవించగా, పెడచెవిన పెట్టినట్లు సమాచారం. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులైనా స్పందించి సార్టింగ్ కార్యాలయం తరలిపోకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఆరు గ్యారంటీ పథకాలపై కళాజాతా

దండేపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలుపై దండేపల్లి, మ్యాదరిపేట, తాళ్లపేట గ్రామాల్లో శుక్రవారం సాంస్కృతిక సారధి కళాకారులు ఆటాపాట ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 19 నుంచి వచ్చే నెల 7వరకు ప్రజా పాలన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల విజయోత్సవ కార్యక్రమాలపై కళాకారులు ప్రజలకు వివరిస్తారన్నారు. కళాకారుల టీమ్ లీడర్ రమేష్, కళాకారులు కృష్ణ, లక్ష్మణ్, కిష్టయ్య, సంతోష్, లచ్చన్న, నాగలక్ష్మి, తిరుపతి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు



చెస్ ఆడుతున్న మహిళలు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా సంక్షేమాధికారి స్వరూపరాణి జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు. క్యారం, చెస్, రన్నింగ్, షాట్‌పుట్ తదితర పోటీలను నిర్వహించారు. ఫీల్డ్ రీసోర్స్ ఆఫీసర్ ఫర్హానాబేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, జూనియర్ అసిస్టెంట్ రవికాంత్, ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, సూపర్ వైజర్ ప్రసన్న, విష్ణుప్రియ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర సందర్శన

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): 9వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సు - ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్‌నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులను క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్లినట్లు ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న తెలిపారు. రాపల్లిలో బ్రెడ్ కంపెనీని సందర్శించి బ్రెడ్ తయారీ, ప్యాకింగ్, విక్రయంపై వివరించామన్నారు. అలాగే పత్తి, వరి, కంది వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడంతో పాటు పంటల సాగు విధానాలను వివరించినట్లు చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం, నిల్వ, నీటి విడుదల చేసే విధానాల గురించి ప్రాజెక్ట్ అధికారులతో విద్యార్థులకు వివరింపజేసినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వృత్తి విద్యా ఉపాధ్యాయులు సుమలత, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మెల్ స్కూల్‌లో ఫ్యూజన్ ఫెస్ట్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిషప్

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కార్మెల్ స్కూల్‌లో శుక్ర, శని వారాల్లో నిర్వహిస్తున్న ఫ్యూజన్ ఫెస్ట్ కార్యక్రమాన్ని శుక్రవారం బిషప్ జోసఫ్ కున్నత్ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఫాదర్ జోస్‌లు విద్యార్థుల ఆవిష్కరణలను తిలకించి అభినందించారు. ప్రిన్సిపాల్ రిన్సీ, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

చెన్నూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్వర్ధన్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కిశోర్‌కుమార్, ఐక్యూసీ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సర్వర్ పాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీపీఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శశికిరణ్

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జిల్లాకు చెందిన శశికిరణ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ తెలిపారు. శుక్రవారం సైకాలజిస్టుల డిజిటల్ సమావేశంలో ఈ నియామకాన్ని చేసినట్లు తెలిపారు. శశికిరణ్ మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలో సంఘ సభ్యత్వాన్ని పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. సైకాలజిస్ట్‌లకు రాష్ట్రస్థాయిలో ఒక సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందని తెలిపారు.

నిరుపేద కుటుంబానికి సరుకులు అందజేత

దండేపల్లి, నవంబరు 22: కోర్విచెల్మ గ్రామానికి చెందిన బియ్యాల మల్లేష్ క్యాన్సర్‌తో ఇటీవల మృతి చెందాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో కారుకూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది సురేందర్ నిత్యావసర సరుకులను అందజేశారు. ముద్దసాని మౌళి, కర్రే మౌళి, సురేందర్, రాజశేఖర్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

స్వామియే శరణం అయ్యప్ప



మందమర్రి టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప దీక్షలు ప్రారంభమయ్యాయి. దీక్షలు స్వీకరించిన భక్తులు కఠోర నియమాలు ఆచరించాల్సి ఉంటుంది. అయ్యప్ప మాలాధారణ స్వీకరించే భక్తుల సంఖ్య పెరుగుతోంది. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో దాదాపు ఆరు గుంటల స్థలంలో 2001లో దివంగత ఉపేందర్ గురుస్వామి చందాలు వసూలు చేసి ఆలయాన్ని నిర్మించారు. ఉదయం 4 గంటలకు చన్నీటి స్నానం ఆచరించి 6 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం భిక్ష, సాయంకాలం చన్నీటి స్నానమాచరించి అల్పాహారం స్వీకరిస్తారు. 41 రోజుల పాటు దీక్ష కొనసాగిస్తారు. అనంతరం ఆలయాల్లో ఇరుముడి పూజ నిర్వహిస్తారు. కొందరు శబరిమలై వెళుతుండగా మరికొందరు సమీప ఆలయాల్లో మాల విరమణ చేస్తారు.

- ప్రారంభమైన దీక్షలు
- 41 రోజుల కఠోర నియమాలు

అయ్యప్ప మండల పూజ..

అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు ఆలయంలో లేదా నివాసాల వద్ద మండల పూజ చేస్తారు. అరటి చెట్లను తీసుకువచ్చి 18 మెట్లతో పడి పూజలు నిర్వహిస్తారు. స్వామి వారి చిత్రపటాలతో గురుస్వాములు పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. మాలాధారణ స్వీకరించి శబరిమల వెళ్లిన భక్తులు బంగారు మెట్లు ఎక్కి పూజలు నిర్వహిస్తారు. అనంతరం జనవరి 14వ తేదీ జ్యోతి దర్శనం చేసుకుంటారు.



అయ్యప్ప మాల స్వీకరిస్తున్న భక్తుడు

అక్కడ నుంచి తిరిగి వారి వారి నివాసాల్లో మాల విరమణ చేస్తారు.

అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం...

పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో డిసెంబర్ 1 నుంచి జనవరి 20వ తేదీ వరకు 50 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అయ్యప్ప మాల స్వీకరించిన భక్తులు వంటలు వండుతారు. వివాహ మహోత్సవాలు, ఇతర శుభకార్యాలకు పది వేలు చెల్లిస్తే కమిటీ వారు అన్నదానం చేస్తుంటారు. అన్నదానానికి ప్రత్యేకంగా ఒక హాల్ నిర్మించారు.

కుటుంబాలకు దూరంగా....

అయ్యప్ప మాలాధారణ స్వీకరించిన వారు 40 రోజులు కుటుంబాలకు దూరంగా ఉంటారు. పది మంది చొప్పున ఒక గది తీసుకొని దీక్షలు పూర్తయ్యే వరకు ఉంటారు. రోజు వారీగా ఆలయానికి వెళ్లి పూజలు చేసి తిరిగి రూంలో నిద్రిస్తుంటారు. ఆలయానికి వెళ్లని వారు గదిలోనే పూజలు చేసుకొని వంటలు చేసుకుంటారు.

ఇరవై సార్లు దీక్ష స్వీకరించాను..

:మద్ది శంకర్, అయ్యప్ప భక్తుడు



అయ్యప్ప దీక్ష ఇరవై సార్లు స్వీక రించాను. ఆలయంలోనే ఉంటాను. స్వామిని నమ్ముకుంటే అంతా మేలు జరుగుతుందనే నమ్మకం. దీక్ష అనంతరం శబరిమల వెళ్లి జ్యోతి దర్శనం చేసుకుంటాను.

ఎనిమిది సార్లు పాదయాత్రగా వెళ్లాను..

:బీరం రవి, అయ్యప్ప భక్తుడు



అయ్యప్ప స్వామిని నమ్ముకున్న వారికి శుభమే కలుగుతుంది. ఇప్పటికి 8 సార్లు శబరిమల వెళ్లాను. జ్యోతి దర్శనం అనంతరం మాల విరమణ చేస్తాను. స్వామి మీద నమ్మకంతో మాలాధారణ స్వీకరించే వారి సంఖ్య పెరుగుతుంది.

నియమాలు పాటించాలి

:ఉపేందర్, గురుస్వామి



అయ్యప్ప మాల దీక్ష స్వీకరించిన స్వాములు నియమాలు పాటించాలి. వేలాది మంది భక్తులకు ఇరుముడి కట్టాను. ఆలయంలో రోజు స్వామికి రెండు పూటలు పూజలు నిర్వహిస్తా. 40 రోజుల పాటు ఆలయంలో ఉండి భక్తుల సేవకు అంకితమవుతాను.

నస్పూర్‌లో యోగా శిక్షణ తరగతులు



నస్పూర్‌లో యోగా శిక్షణ

నస్పూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ ఆవరణలో యోగా శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6.30 గంటల నుంచి 7.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు శిక్షకులు శిక్షణను ఇస్తారు. పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలకు యోగాపై అవగాహన కల్పించారు. ఇక్కడ యోగా శిక్షణ ఇవ్వడానికి ఇద్దరు యోగా శిక్షకులు సుధాకర్, మేఘనలను ఆయుష్ శాఖ కేటాయించింది. యోగా అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి, నస్పూర్ ఆయుష్ వైద్యాధికారి, జి. పద్మజా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మమత, హెచ్ఈవో రమేష్ పాల్గొన్నారు.

శిక్షకుల నియామకం

జిల్లాలో ఆయుష్ ఆధ్వర్యంలో 10 ఆయుర్వేద, యునాని డిస్పెన్సరీలు పని చేస్తున్నాయని ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి పద్మజా తెలిపారు. ఒక్కో కేంద్రానికి పురుష, మహిళ యోగా శిక్షకులను నియమించినట్లు తెలిపారు. నస్పూర్, చెన్నూరు, మందమర్రి, తాండూరు, దేవాపూర్, బెల్లంపల్లి, జన్నారం, కోటపల్లి, నెన్నెల, కన్నెపల్లిలు ఉన్నాయన్నారు. ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో యోగా శిక్షణ ఆయా కేంద్రాలు కొనసాగుతాయన్నారు. ప్రజలు యోగాపై అవగాహన పెంచడానికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక



కమలాకర్

జైపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జైపూర్ గురుకులంలో టీజీటీ ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న సెరిమెల కమలాకర్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చ రర్‌గా ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. 2022లో నోటిఫికేషన్ రాగా 2023 సెప్టెంబరులో రాత పరీక్ష జరిగిందన్నారు. కమలాకర్ 2019 నుంచి గురుకులంలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు, బంధువులు అభినందించారు.

నేడు మంచిర్యాలలో నేతకాని ఆత్మగౌరవ సభ

దండేపల్లి, నవంబరు22(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో శనివారం నిర్వహించే నేతకాని ఆత్మగౌరవ సభను విజయ వంతం చేయాలని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ళ రాజమల్లు, మండల అధ్యక్షుడు దూట సాయికుమార్‌లు కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆధ్వర్యంలో సభ జరుగుతుందన్నారు. శుక్రవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. రాములు, ఇస్తాకర్, రాజలింగు, గంగారం, రాజేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

వరి కోతల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

నెన్నెల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన ధాన్యం దిగుబడుల కోసం రైతులు వరి కోతల్లో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన అన్నారు. శుక్రవారం నెన్నెల శివారులో పొలాల వద్ద వరి కోతలపై అవగాహన కల్పించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుంద న్నారు. పొలం ఎండిన తర్వాతనే కోయాలన్నారు. తేమ శాతం 17కు తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. కళ్లంలోనే ఆరబెట్టి, తాలు, తప్ప లేని ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకురావాలని సూచించారు. పొలం కోతలఅనంతరం వరికొయ్యలను కాల్చవద్దని, కలియదున్నితే భూసారం పెరుగుతుందన్నారు. ఏఈవో రామ్‌చందర్ ఉన్నారు.

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): కేతనపల్లి గ్రామంలో ఏఈవో హెప్సిబా వరి, పత్తి పంటల నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రైతులు వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలి ఉన్న వ్యర్థాలను కాల్చకూడదని చెప్పారు. వ్యర్థాలను కాల్చినట్లయితే భూసారం దెబ్బతింటుందని తెలిపారు.

బొగ్గు బ్లాకులను వేలం వేయవద్దు : సీపీఎం

శ్రీరాంపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులను వేలం వేయవద్దని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు గోమాస ప్రకాష్ అన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకులను సంస్థకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఓసీపీ, సీసీసీలోని ఆటోల అడ్డాలు, భవన నిర్మాణ కార్మికుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ప్రకాష్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలు ఎంతో మంది సింగరేణిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారన్నారు. చాలా కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నాయన్నారు. సంస్థ ప్రైవేటుపరం అయితే పేదలకు, రైతులకు ఉచిత విద్యుత్ లేకుండా పోతుందన్నారు. బొగ్గు బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్, మిడివెల్లి రాజ్ కుమార్, మోహన్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): ఆదాని, అంబానీలను కుబేరులను చేసేందుకు మోదీ ప్రభుత్వం ఆరాట పడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. కాసిపేట 2వ గని, కోమటిచేను, పల్లంగూడ, కోనూరు, ధర్మారావుపేట, కొండాపూర్, మల్కేపల్లి గ్రామాల్లో కేంద్రం చేపడుతున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ, సంతకాల సేకరణ చేపట్టారు. బీఎస్ఎన్ఎల్‌ను అంబానికి, సింగరేణి ఆదానికి దోచి పెట్టేందుకు కేంద్రం కుట్రలు పన్ను తుందన్నారు. బొగ్గు బ్లాకుల వేలం పాటలను రద్దు చేసి సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు.

సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ కుమారదీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీపీవో వెంకటేశ్వర్‌రావుతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో పూర్తి స్థాయిలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వ పోర్టల్‌లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో 562 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని, ఒక రోజులో కనీసం 30 కుటుంబాలకు తగ్గకుండా పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. డిసెంబరు 1లోగా వివరాల నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాల నమోదు తీరును పరిశీలించారు.

భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లిలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి వెంకటేష్‌లు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల, ఇందిరమ్మ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంకు చెందిన భూమిని కొందరు కబ్జా చేస్తున్నారన్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పకళలో భళా

సుద్ద, పాలరాయి, సిమెంటుతో తయారీ



వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో మహేందర్

జైపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి శిక్షణ లేకుండా పట్టుదల, కృషితో శిల్పకళా రంగంలో రాణిస్తున్నారు మండలంలోని కుందారం గ్రామానికి చెందిన చిలకాని మహేందర్. టీవీలో సుద్ద ముక్కలతో బొమ్మలు తయారు చేయడంపై ప్రసారమైన కథనంతో ప్రేరణ పొందాడు. సుద్ద ముక్కలతో ప్రారంభమైన కళారూపాల తయారీ ఇప్పుడు కళాఖండాలను తీర్చిదిద్దే స్థాయికి చేరింది. ఐటీఐలో ఎలక్ట్రిషియన్ పూర్తి చేసిన మహేందర్ ఆసక్తి ఉన్న కళారంగంపై మక్కువ పెంచుకున్నారు. అనతి కాలంలోనే ఎన్నో వైవిధ్యమైన బొమ్మలను తయారు చేశాడు. గణపతి, హనుమాన్, బుద్ధుడు, గ్లోబు, క్రికెట్ బ్యాట్‌లను తయారు చేశారు. వీటి తయారీకి బ్లేడు, పిన్నీసులను మాత్రమే వినియోగిస్తున్నాడు.

పాలరాయి, సిమెంటుతో శిల్పాలు

పాలరాయి, మట్టి, సిమెంటుతో కళాకృతులను రూపొందిస్తున్నాడు మహేందర్. కుందారం, వేలాల ఆలయాలతోపాటు ఎస్టీపీపీలో మహేందర్ తయారు చేసిన ఆకృతులు దర్శనమిస్తున్నాయి. కుందారంలోని హనుమాన్ ఆలయానికి శివలింగం,ఏనుగు, హనుమాన్ ఆకృతులను అందంగా తీర్చిదిద్దాడు. చెన్నూరులో మల్లికార్జున స్వామి ఆలయం గోపురాన్ని చక్కగా తయారు చేశారు. మహేందర్ తయారు చేసిన ఐదు శిరస్సుల నాగసర్పం ఆకృతి నాగులమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. సిమెంటుతో తయారు చేసిన నెమళ్లను ఎస్టీపీపీ మైదానంలో ఏర్పాటు చేశారు. పాలరాయి, గ్రానైట్ రాళ్లతో దేవుడి మందిరాలు, తులసీ గద్దెలు, శివలింగం, వినాయకుడు, రుబ్బురోలు, ఏనుగు తదితర విగ్రహాలను తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం సూక్ష్మకళలో ప్రతిభను చాటుతున్న మహేందర్ పెన్సిల్‌పై హనుమాన్, శివుడు, బుద్ధు డు, శివలింగం తదితర ఆకృతులను తయారు చేస్తున్నాడు.




సుద్దతో తయారు చేసిన వినాయకుడు


రాతి శిల్పాలు చెక్కడమే లక్ష్యం

చిలకాని మహేందర్




చిన్నప్పటి నుంచి బొమ్మలు వేయడం, తయారు చేయడం పై ఆసక్తి ఏర్పడింది. సుద్ద ముక్కలతో కళాకృతులు తయారు చేశాక సిమెంటు, పాలరాయితో చేసేందుకు యత్నించి అందులో నైపుణ్యం సాధించాను. వివిధ ఆలయాలకు వెళ్లినప్పుడు రాతి శిల్పాలను చూస్తుంటా. ప్రాచీన కాలంలో శిల్పులు వాటిని ఎంతో అందంగా చెక్కారు. వాటిలా శిల్పాలు తయారు చేయాలనిపిస్తుంది. రాతితో శిల్పాలు చెక్కడం లక్ష్యంగా పెట్టుకున్నాను. నా దగ్గర పని చేస్తున్న ఐదుగురికి విగ్రహాల తయారీని నేర్పిస్తున్నా. కుందారంలోని హనుమాన్ ఆలయంలో విగ్రహాలను తయారు చేసే పనిలో నిమగ్నమయ్యాను.





మహేందర్ రూపొందించిన కళారూపాలు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు



న్యూస్ బాక్స్

14న జాతీయ లోక్ అదాలత్

గర్మిళ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు వారి కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. క్రిమినల్, బ్యాంకు రికవరీ, బీమా, కుటుంబ కేసులు పరిష్కారమవుతాయని తెలిపారు. న్యాయ సలహాల కోసం జిల్లా, మండల న్యాయ సేవా సంస్థన సంప్రదించాలని తెలిపారు.

మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో కిషన్

హాజీపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో కిషన్ శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేకాధికారిని అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఏపీవో మల్లయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

భీమారం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతామని తహసీల్దార్ సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

సార్టింగ్ ఆఫీస్ తరలిపోతోంది..?

- ఎన్‌ఎస్‌హెచ్ కార్యాలయానికి తరలించే సన్నాహాలు
- రిజిస్టర్డ్, ఆర్డినరీ పోస్టల్ సేవలకు అంతరాయం
- 24 గంటలకు బదులు 72 గంటలు పట్టే అవకాశం
- ఇప్పటికే తరలిపోయిన స్పీడ్ పోస్ట్ కార్యాలయం
- స్పందనలేని తపాలాశాఖ ఉద్యోగ సంఘాలు



మంచిర్యాలలోని ఆర్‌ఎంఎస్ సార్టింగ్ కార్యాలయం

మంచిర్యాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని రైల్వే మెయిల్ సర్వీస్ (ఆర్‌ఎంఎస్) సార్టింగ్ ఆఫీస్‌ను తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఆ శాఖ ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయి. సార్టింగ్ ఆఫీస్‌ను తరలిస్తే పోస్టల్ సేవలకు కనీసం రెండు మూడు రోజులు వేచి చూసే పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో పది పాత జిల్లాల పరిధిలో పోస్టల్ సార్టింగ్ కార్యాలయాలు ఉండేవి. రవాణా మార్గాలు సరిగ్గాలేని ఆ రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి నిర్మల్‌లో సార్టింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో పోస్టు ద్వారా వివిధ రకాల పార్సిళ్లు పంపిణీ చేసేందుకు కనీసం నాలుగైదు రోజులు పట్టేది. అనంతరం రైల్వే సేవలు అందుబాటులోకి రావడం, ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మంచిర్యాల పట్టణం మీదుగా రైల్వేలైను ఉండటంతో సేవల్లో వేగం పెంచే ఉద్దేశ్యంతో 1986లో సార్టింగ్ కార్యాలయాన్ని ఇక్కడకు తరలించారు. అప్పటి నుంచి రైల్వేస్టేషన్ సమీపంలోని తపాలశాఖ కార్యాలయంలో సార్టింగ్ సేవలు కొనసాగుతున్నాయి. సార్టింగ్ కార్యాలయంలో 24 గంటలపాటు స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్టు, పార్సిల్, ఆర్డినరీ సేవలు ప్రజలకు అందుతాయి.

తరలింపునకు సన్నాహాలు...

దేశవ్యాప్తంగా ఉన్న సార్టింగ్, ట్రాన్స్‌జిట్ కార్యాలయాల సంఖ్యను తగ్గించడం ద్వారా నేషనల్ సార్టింగ్ హబ్ (ఎన్‌ఎస్‌హెచ్)కు అనుసంధానం చేయాలని ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (డీజీపీఎస్) నుంచి గత నెల 17న ఆదేశాలు జారీ అయ్యాయి. ఆ ఆదేశాలను హైదరాబాద్‌లోని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ అమలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని మంచిర్యాల, మహబూబ్‌నగర్ సార్టింగ్ కార్యాలయాలను ఎత్తివేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ విషయమై ఇప్పటికే ఆయా కార్యాలయాల ముఖ్య అధికారులకు ఆదేశాలు అందాయి. వారం, పది రోజుల్లో మంచిర్యాలలోని సార్టింగ్ ఆఫీస్‌ను ఎత్తివేయడం ద్వారా కాజీపేటలో ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌హెచ్ కార్యాలయానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పార్సిళ్ల పంపిణీలో ఆలస్యం...!

వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి మొదట హైదరాబాద్‌కు మెయిల్ వస్తుండగా, అక్కడి నుంచి భాగ్యనగర్, దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లద్వారా మంచిర్యాల సార్టింగ్ ఆఫీస్‌కు చేర్చేవారు. రాత్రికి రాత్రే కార్యాలయ సిబ్బంది మెయిల్స్‌ను ప్రాంతాల వారీగా వేరు చేసి ఉదయమే ఆర్టీసీ బస్సుల్లో వాటి గమ్యస్థానాలకు చేర్చేవారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం జిల్లాలకు సంబంధించి 52 ప్రధాన కార్యాలయాల ద్వారా సంబంధిత పార్సిళ్లు పంపిణీ అవుతున్నాయి. సుమారు 24 గంటల్లోనే ప్రజలకు పోస్టల్ సేవలు అందేవి. ప్రస్తుతం...

మిగతా 7లో

శిల్పకళలో భళా

- సుద్ద, పాలరాయి, సిమెంటుతో తయారీ

7



మహేందర్ రూపొందించిన విగ్రహం

నిరుపయోగంగా తరగతి గదులు..

- మరమ్మతులకు నోచుకోని భవనాలు
- అరకొర వసతుల మధ్య చదువులు

6

స్వామియే శరణం అయ్యప్ప...

- ప్రారంభమైన దీక్షలు
- 41 రోజుల కఠోర నియమాలు

7



అయ్యప్ప బిక్ష చేస్తున్న భక్తులు

మామిడిగూడెంలో వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

కాసిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మామిడిగూడెంలో జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు వైద్య శిబిరాలను కొనసాగించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. మామిడిగూడెంలో జ్వరాలు ప్రబలి ప్రజలు మంచాన పడ్డారనే వార్త గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. స్పందించిన జిల్లా యంత్రాంగం మామిడిగూడెంలో వైద్య శిబిరం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 62 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశామని, 12 మంది రక్త నమూనాలను సేకరించామన్నారు. ఇంటింటికి వెళ్లి ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఉప వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, కాసిపేట మెడికల్ ఆఫీసర్ కిరణ్, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాస్, పర్యవేక్షకులు నాందేవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వెంకటసాయి పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలుచేయాలి



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి

గర్మిళ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : డిసెంబరు 15లోగా గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పంచాయతీ అధికారులతో ఆయన కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్లలో కంపోస్టు ఎరువులను తయారు చేయాలని సూచించారు. నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్, సీడ్ డిబ్లింగ్ చేయాలన్నారు. 26న ప్రజా పాలన విజయోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



డీఈవోకు సమ్మె నోటీసు అందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు డీఈవో యాదయ్యకు సమ్మె నోటీసు అందించారు. వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తమను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె చేపడతామని తెలిపారు. సుమలత, పనిబాల, అశోక్, జనార్ధన్, మధు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



జన్నారంలో పోస్టర్లను విడుదల చేస్తున్న మాల సంఘం నాయకులు

జన్నారం/దండేపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకణకు వ్యతిరేకంగా డిసెంబరు1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలాల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా జేఏసీ కన్వీనర్ తొగారి సుధాకర్, మండల అధ్యక్షుడు మ్యాడ దయాకర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం దండేపల్లిలో పోస్టర్లును ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలన్నారు. సంఘం కోకన్వీనర్ జూపాక సుధీర్, ఉద్యోగుల జేఏసీ సంజీవరావు, మల్లన్న, గజ్జెలి లక్ష్మణ్, జంజిలి సాగర్, సంతపురి రాజన్న, పాల్గొన్నారు.

అఘోరీ నాగ సాధువుల పూజలు

కాసిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాసిపేట మండల కేంద్రంలోని కోదండరామాలయం, శివాలయాలను శుక్రవారం అఘోరీ నాగ సాధువులు సందర్శించారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నుంచి శ్రీశైలం వెళుతూ మార్గమధ్యలో కాసిపేట మండల కేంద్రంలోని ఆలయాలను సందర్శించారు. రెండు కార్లలో 10 మంది అఘోరీ నాగ సాధువులు ఆలయాల్లో పూజలు చేశారు. విషయం తెలుసుకున్న ప్రజలు వారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నుంచి బయలుదేరి శ్రీశైలం వెళ్తున్నామని తెలిపారు. గ్రామస్థులు కొందరు వారితో మాట్లాడారు. అనంతరం స్థానిక పూజారి వారికి బిక్ష ఏర్పాటు చేశారు.

దివ్యాంగుల పెన్షన్ పెంచాలి



నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

మంచిర్యాల అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐబీ ప్రాంతంలో నిరసన తెలిపారు. సమితి జాతీయ కోర్ కమిటీ కోచైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు, వృద్ధులు, వితంతువుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. దివ్యాంగుల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. బూర్ల మహేందర్, సతీష్, అప్పారావు, రాచర్ల రాజయ్య, రామ శ్రీనివాస్, బండోజు నరేష్, పాల్గొన్నారు.

నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

బెల్లంపల్లి/మందమర్రి టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు వినోద్, వివేక్‌లు సీఎం రేవంత్‌రెడ్డికి హైద్రాబాద్‌లో వినతిపత్రం అందించారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో నేతకాని ఆత్మ గౌరవ భవన్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు. నేతకాని సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల విషయంలో న్యాయం చేయాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే సీఎంకు పరిచయం చేశారు. నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి, నాయకులు దుర్గం గోపాల్, దుర్గం నరేష్, తిరుపతి, మాసాడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

బెల్లంపల్లిరూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఒక మహిళ శుక్రవారం తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన రాంటెంకి శరణ్య కన్నాల శివారులో ఆరిజన్ డెయిరీ స్థలంలో కూలీ పని చేస్తుండగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆయన డ్రైవర్ కృష్ణలు వచ్చి బెదిరించారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంపై ఎస్‌ఐ రమేష్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందింది వాస్తవమేనని తెలిపారు.

ఆరిజన్ డెయిరీ నిర్వాహకులను నమ్మి మోసపోవద్దు

బెల్లంపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆరిజన్ డెయిరీ నిర్వాహకుడు ఆది నారాయణను నమ్మి రైతులు, ప్రజలు మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నాల శివారులోని జాతీయ రహదారి పక్కన సర్వే నెంబరు 89/2లో భూమిని తన వద్ద కొనుగోలు చేశానని పేర్కొంటూ మాయమాటలు చెప్పి భూమిని అమ్మే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. తాను ఆదినారాయణకు ఎలాంటి భూమిని అమ్మలేదని, ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుతో సత్వర సేవలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలకు క్యాన్సర్ ఆసుపత్రి మంజూరైనట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉత్తర తెలంగాణకు మంజూరైన నాలుగు క్యాన్సర్ ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాలలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేశారు. క్యాన్సర్ ఆస్పత్రితో పాటు ఆయుష్ హాస్పిటల్‌ను ప్రస్తుత ఐటీఐ స్థలం ఆవరణలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డయాలసిస్ కేంద్రంలో పడకల సంఖ్యను 10 నుంచి 30 వరకు పెంచడంతో స్థానికంగా డయాలసిస్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రోడ్డు ప్రమాద బాధితుల కోసం అత్యవసర సేవలు అందించేందుకు ట్రామా సెంటర్ కూడా నియోజకవర్గానికి మంజూరైందన్నారు. ట్రామా సెంటర్‌లో నైపుణ్యంగల వైద్య సిబ్బందిచే 24 గంటలపాటు సేవలు అందనుండగా కాలేజ్‌రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న 350 పడకల ఆస్పత్రిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రామా సెంటర్ పనులు డిసెంబర్ నెలాఖరు వరకు కార్యరూపం దాల్చుతాయన్నారు.

హాజీపూర్ మండలం ముల్కల్ల నుంచి బసంత్‌నగర్ అనుసంధానంగా గోదావరి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ ఆరంభమైందన్నారు. వేంపల్లిలో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కు పనులు డిసెంబరులో ప్రారంభించనున్నట్లు తెలిపారు. పట్టణానికి వరద ముంపు లేకుండా రాళ్లవాగు కరకట్టల నిర్మాణ పనులు 20 రోజుల్లోగా ప్రారంభమవుతాయని తెలిపారు. దండేపల్లి, లక్సెట్టిపేట మండలాలకు నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్‌లు మంజూరు కాగా, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. మంచిర్యాలలో రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి రూ.81 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కాగజ్‌నగర్‌కు వెళ్లాల్సిన ఈఎస్ఐ ఆసుపత్రి మంచిర్యాలకు మంజూరుకాగా, కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలం కేటాయించినట్లు వివరించారు. రంగంపేట సమీపంలో రాళ్ళ వాగుపై వంతెన నిర్మాణ పనులు త్వరలో చేపట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. శ్రీశ్రీ నగర్‌లోని వంద ఫీట్ల రోడ్‌కు ఉన్న ఆటంకాలను తొలగిస్తామని చెప్పారు. సాయికుంటలో గల 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలి పారు. మంచిర్యాలలో సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు విన్నవిం చిన వెంటనే స్పందించి అభివృద్ధి పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రేంసాగర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తరుపతి, పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలి

మందమర్రి టౌన్, (ఆంధ్రజ్యోతి): ప్రజల కోసమే తమ ప్రభుత్వం అహర్నిషలు పని చేస్తుందని, పని చేసే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం మానుకోవాలని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. వేంకటేశ్వర ఆలయానికి చెందిన అనంతచారి సోదరుడి కుమారుని వివాహం ఇటీవల జరగగా వారిని కలిసి జ్ఞాపికను అందజేశారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7న ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా విజయోత్సవ వేడుకలను, ప్రజాపాలన సంబరాలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పీసీసీ సభ్యులు నూకల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దం జనార్దన్, రాష్ట్ర కార్యదర్శి ముజాహిద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరికోత సమయంలో రైతులు మెళకువలు పాటించాలి

దండేపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వరికోత సమయంలో మెళకువలు పాటిస్తే నాణ్యమైన ధాన్యంతో ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ రైతులకు సూచించారు. గూడెం, కన్నెపల్లి, ముత్యంపేట, దండేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట పూర్తిగా ఎండిన తర్వాత కోయాలన్నారు. ధాన్యం ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయం సందర్శించి రిజిష్టర్లు తనిఖీచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. కస్తూర్బా విద్యాలయంలో చేపట్టే భవన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ సంధ్యరాణి, వ్యవసాయ శాఖ అధికారి గొర్ల అంజిత్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐ భూమన్న, ఐకేపీ ఏపీఎం బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్, (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. లక్సెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. ధాన్యం కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తేమ తక్కువగా ఉండాలని రైతులకు సూచించారు.



కొనుగోలు కేంద్రంలో ధాన్యంను పరిశీలిస్తున్న కలెక్టర్

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జైపూర్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ చేసుకోవాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. శుక్రవారం పౌనూరు, కిష్టపూర్, టేకుమట్ల, శెట్ పల్లి, శివ్వారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం సన్నరకం వడ్లకు బోనస్ ప్రకటించిందని, బోనస్‌తో కలుపుకుని రూ.2820, దొడ్డురకానికి రూ.2300 మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘాలకు ప్రాధాన్యం ఇస్తుందని, వచ్చే రబీలో ప్రభుత్వం పూర్తిగా డీసీఎంఎస్, పీఏసీఎస్ సెంటర్లను రద్దు చేసి మహిళా సంఘాలకే కేటాయిస్తుం దని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలని, హార్వెస్టర్ ఆర్పీఎం దొడ్డు రకానికి 20, సన్నరకంకు 18 ఉండేలా చూడాలన్నారు. దళారులు రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. జిల్లాలో 11 రైసుమిల్లులకు ధాన్యం సరఫ రాకు అనుమతించామని, 25 వేల మెట్రిక్ టన్నులు గోదాముల్లో పెట్టుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): తాండూర్, అచ్చలాపూర్, రేచిని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ పరిశీలించారు. కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ శుక్రవారం తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.